# అనుమతులు నిల్.. నిర్మాణాలు ఫుల్



జగద్గిరిగుట్ట శ్రీనివాస్ నగర్ చివరి బస్టాండ్ సమీపంలో హై టెన్షన్ కరెంటు తీగల ముందు ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణం



కైసర్ నగర్ 40 ఫీట్ల రోడ్డులో జీరో అనుమతులతో వెలుస్తున్న నాలుగు అంతస్థుల అక్రమ నిర్మాణం






## అక్రమ నిర్మాణంపై చర్యలేవి...?

- రోడ్డు కబ్జా చేసి భవన నిర్మాణం
- 60 గజాల కొనుగోలు, 75 గజాల్లో నిర్మాణం
- గాజులరామారం సర్కిల్ లో అధికారుల వింతపోకడ
- అక్రమ నిర్మాణం పై అంతప్రేమ ఎందుకు
- వార్తలు రాసినా మామూళ్ల మత్తు వదలదా...?
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోరా...?

### అక్రమనిర్మాణానికి అడ్డుకట్ట పడేనా...?


- జీరో పర్మిషన్ తో భవన నిర్మాణం
- ప్రభుత్వ భూమిలో అనుమతులతో పనిచేస్తున్న నిర్మాణదారుడు
- సర్కిల్ - 57 లో రెచ్చిపోతున్న భవననిర్మాణదారుడు
- రోడ్డును సైతం ఆక్రమించిన నిర్మాణదారుడు
- 60 గజాలు కొనుక్కుని 75 గజల్లో భవన నిర్మాణం
- బంద నవాజ్ బస్తీలో అనుమతులతో పని లేదా...?
- దేవేందర్ నగర్ వైపు కన్నెత్తి చూడని టౌన్ప్లానింగ్ అధికారులు
- అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలంటూ ఫిర్యాదులు

గాజులరామారం / కుత్బుల్లాపూర్, నవతరం:









మిథిలా నగర్లో జీరో అనుమతులతో వెలుస్తున్న కమర్శియల్ షెట్టర్ల సముదాయం



దేవేందర్ నగర్లో టౌన్ ప్లానింగ్ చైర్మెన్ రజియుద్దున్ తో వాగ్వాదానికి దిగుతున్న నిర్మాణదారులు, మద్దతుదారులు

- **అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్న అధికారులు**
- **నిద్రమత్తులో గాజులరామారం టౌన్ప్లానింగ్ యంత్రాంగం**
- **నిర్మాణదారుల బెదిరింపులే కారణమా..?**
- **జోనల్ కమిషనర్ చర్యలు తీసుకుంటారా.. లేదా..?**
- **ఆమ్యామ్యాలతో సరిపెడతారా..?**
- **సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు**

కుత్బుల్లాపూర్, నవతరం:

సైబరాబాద్ మున్సిపల్ కుత్బుల్లాపూర్ జోన్ మహాదేవపూర్ డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్, కైసర్ నగర్, మిథిలా నగర్ పరిసర ప్రాంతాల్లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఓ వైపు అనుమతులు లేని బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు.. మరో వైపు అదే స్థాయిలో కమర్షియల్ షెడ్ల నిర్మాణాలు.. ఇలా తమ ఇష్టానుసారంగా నిర్మాణదారులు తమ పనులు కొనసాగిస్తున్నా.. పరోక్షంగా సహకరిస్తున్న కొందరు అవినీతి టౌన్ ప్లానింగ్ మాత్రం అందినకాడికి దొడ్డిదారిన దండుకుంటూ తమ విధులనే మర్చిపోతున్నారు. స్థానికంగా ఉన్న సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు కొన్ని వందల ఫిర్యాదులు చేస్తున్నా.. కేవలం నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్ లు అంటూ కాలాయాపన చేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు సంబంధిత అధికారులు. అందుకు కొన్ని వందల ఉదాహరణలున్నాయి. చింతల్ సర్కిల్ పరిధిలోని జగద్గిరిగుట్ట వాటర్ వర్క్స్ ముందు అంజయ్య నగర్ లో వెలిసిన బహుళ అంతస్తుల భవన నిర్మాణం, శిరిడీ హిల్స్ -- 1 లోని రోడ్ నంబర్ 17, 18 లో వెలిసిన జీరో అనుమతులు -- ఆరు అంతస్తుల నిర్మాణాలు.. వీటిపై వార్తా కథనాలు.. అయినా మొద్దు నిద్రను వీడని టౌన్ ప్లానింగ్ అధికారులు. గాజులరామారం సర్కిల్ మహదేవపురం డివిజన్ దేవేందర్ నగర్, బంద నవాజ్ బస్తీ, దేవేందర్ నగర్ చౌరస్తా, కైసర్ నగర్, మిథిలా నగర్ లో అక్రమ షెడ్ల నిర్మాణం.. ఇలా రాయడానికే చిరాకు తెప్పించేలా అక్రమ నిర్మాణాలు. పదుల సంఖ్యలో వార్తా కథనాలు, వందల సంఖ్యలో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా మేలుకొని అవినీతి అధికారులు. ఇక్కడి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సినవారే మొద్దు నిద్రలో ఉంటే ఎవరికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేయాలంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు స్థానిక ప్రజలు. ఇలా జీరో అనుమతులతో బహుళ అంతస్తుల నిర్మాణాలు, కమర్షియల్ షెడ్ల నిర్మాణాలు జరుగుతుంటే వారికి సహకరించిన అధికారులపై ఇప్పటికే ఏసీబీ అధికారుల విచారణ కొనసాగుతుంది. అయినా నిండా మునిగినోళ్లకు చలెక్కడిది అన్నట్టు పాత పద్దతినే కొనసాగిస్తున్నారు ఇక్కడి అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ కమిషనర్లు. అదే అదనుగా భావిస్తున్న నిర్మాణదారులు ఎంతోకొంత వారికి ముట్టజెప్పి, తమ పనులు తాము చేసుకుంటూ.. కొన్ని లక్షలు, కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. ఇకనైనా విజిలెన్స్ అధికారులు ఇక్కడి అవినీతి అధికారుల భారతం పట్టాలని స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా, జోనల్ స్థాయి అధికారులు కల్పించుకుని అక్రమ నిర్మాణాలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

### దేవేందర్ నగర్లో.. జీరో భవన నిర్మాణం.. టౌన్ ప్లానింగ్ పై బెదిరింపులు

మహదేవపురం డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్, బంద నవాజ్ బస్తీలో 60 గజాల ప్రభుత్వ భూమి కొనుగోలు చేసి, 75 గజాల్లో ఏకంగా నాలుగు అంతస్తుల భవన నిర్మాణానికి తెరలేపాడో లక్నో కు చెందిన ముల్లా. సదరు నిర్మాణంపై స్థానిక ప్రజలు ఫిర్యాదులు సైతం లేవనెత్తారు. వార్తా పత్రికల్లో కథనాలు సైతం ప్రచురితమయ్యాయి. ఇదే నేపథ్యంలో నిర్మాణాన్ని పరిశీలించడానికి వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులపై రెచ్చిపోతూ.. అధికారులు వాహనాలను అడ్డుకుంటూ తమదైన శైలిలో బెదిరింపులకు పాల్పడ్డారు సదరు అక్రమ నిర్మాణదారులు.

అదే వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వీటిపై చర్యలు తీసుకోకపోవడానికి కారణం వీరి బెదిరింపులేనా అంటూ ప్రశ్నిస్తున్నారు స్థానిక ప్రజలు. ఇంత జరిగితే ఉన్నత స్థాయి అధికారులు ఎందుకు స్పందించడం లేదు. ఇకనైనా సదరు ఇల్లీగల్ నిర్మాణంపై చర్యలు తీసుకుంటారా.. దొడ్డిదారిన గడ్డి మేశామని ఒప్పుకుంటారా అంటూ సెటైర్లు వేసుకుంటున్నారు ఇక్కడి జనం. ఇదే తరహాలో కైసర్ నగర్ లోని 40 ఫీట్ల రోడ్డులో నాలుగు అంతస్తుల భవన నిర్మాణం యదేచ్ఛగా కొనసాగుతున్నా.. అదే మొద్దు నిద్రలో ఉన్నారు ఇక్కడి టౌన్ ప్లానింగ్ అధికారులు. వీరిది ఒకటే అంతర్మదనం.. అందినకాడికి దదనుకోవడం.. పరోక్షంగా సహకరించడం అంటూ ముక్కుతో నవ్వుకుంటున్నారు ఇక్కకది ప్రజలు.

### మిథిలా నగర్ లో అక్రమ షెడ్డు (కమర్షియల్ షెట్టర్లు)

నిజాంపేట సర్కిల్ -- 58, ప్రగతి నగర్ కు పక్కనే ఉన్న మిథిలా నగర్ లో ప్రగతి నగర్ -- మిథిలా నగర్ మెయిన్ రోడ్డులో ఎనిమిది కమర్షియల్ షెట్టర్ ల అక్రమ నిర్మాణం కొనసాగుతుంది. అందుకు స్థానిక ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారుల అనుమతులు కావాలి కదా ఇలాంటి నిర్మాణాలకు అని అడిగే ప్రయత్నం చేస్తే.. తమకు ఎలాంటి అనుమతులు అవసరం లేదు, వారికి ఇవ్వాల్సింది ఇచ్చాము, ఎవరు ఎన్ని ఫిర్యాదులు చేసినా, ఎన్ని వార్తలు రాసినా మాకు ఏమీ ప్రాబ్లం లేదు. అంటూ స్థానిక ప్రజలను సైతం భయాందోళనకు గురిచేస్తున్నారు నిర్మాణదారులు.

అవినీతి కూపంలో కూరుకుపోయిన గాజులరామారం సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఏ గడ్డి పెడితే బుద్దొస్తుంది..? ఏ గడ్డి పెడితే దొంగ మేతను మేయడం మానేస్తారంటూ పలువురు మండిపడుతున్నారు. ఇకనైనా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా స్థానికంగా వెలుస్తున్న నిర్మాణాలను తక్షణమే కూల్చివేసి.. అక్రమ నిర్మాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే బాగుంటుంది.


Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com